# లక్ష్యరహిత గమ్యరహిత బతుకువద్దు మనకు



(విద్యార్థి దశలో కార్ల్‌మార్క్స్
కవిత - 1836)

యుగయుగాల మానవాళి నలరించు కళాదేవి
సౌందర్యం సమస్తం నా అరచేతికి చిక్కుగాక
దిఙ్మండల సహితంగా ఈ జగత్తు యావత్తు
నా బుద్ధికి సులభంగా అవగాహన మౌనుగాక

నిరుత్సాహ నిరుద్వేగ మిథ్యా జీవితమెందుకు
గుదికాళుల గాడిదలా, చల్లారిన బూడిదలా
అచ్చమైన మనుషుల్లా నిండు బతుకు బతుకుదాం
కోపంతో, తాపంతో, రాగంతో, ద్వేషంతో

శాంతి పూర్ణమైన బతుకు నాకు వద్దు నాకు వద్దు
ఘూర్ణితార్ణవమ్ములాంటి నా మనసుకు పడదు
శాంతి
పోరాటం పోరాటం పోరాటమె నాకిష్టం
మహోత్తాల లక్ష్యాంకితమైనట్టిది

లక్ష్యరహిత గమ్యరహిత బతుకువద్దు మనకు
నిస్సారపు నిర్జీవపు కాకి బతుకు వద్దు మనకు
పదపద పద పోదాం పద దూరంగా వేగంగా
కష్టాలను క్లేశాలను లెక్కించక పోదాం పద

*(కార్ల్‌మార్క్స్ ద్వి శతజయంతి సంవత్సరం సందర్భంగా)*